


ఆరోజు యేదో నవల చదువుతూ రేడియో వింటున్నా! ఇంతలోకే 'పోస్ట్' అనేమాట వినేటప్పటికి గబగబా బయటకు వెళ్ళి ఉత్తరాలు తీసుకొన్నాను. ఉత్తరాలన్నీ బల్లమీదపెట్టి ముందుగా పెళ్ళిశుభలేఖ తీసి చూశాను. ఒక్కసారి ఎగిరి గంతేయాలనిపించింది.

అసలు సంగతి—అన్నయ్య పెళ్ళి!

అన్నయ్యంటే మా స్వంత అన్నయ్యనుకుంటారేమో! కాదు! ఎన్నో నిందలను లెక్క చెయ్యకుండా నేను సంపాదించుకున్న అన్న! కాని స్వంత అన్నకంటే ఎక్కువని గుండెమీద చేయివేసికొని చెప్పగలను. ఇంతకూ మా అన్నయ్యపేరు మీకు చెప్పనేలేదు కదూ! ప్రభాకర్! ఇక చదువంటారా కెమిస్ట్రీలో రిసెర్చి పూర్తిచేసి ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం లెక్చరరు వుద్యోగం చేస్తున్నాడు. ఇక కాబోయే వదిన ఎమ్. ఎస్. సి పూర్తిచేసింది! పేరు పద్మ!

అన్నయ్యను, కాబోయే వదినను తలంచుకుంటూ ఎప్పుడెప్పుడు ఆయనకు ఈ సంగతి చెప్పనా? ఎప్పుడు బయలుదేరాలా? పెళ్ళిచూస్తే యింకా ఆరురోజులే వుంది. ఇలా— ఆలోచిస్తూండగానే సాయంత్రమయింది.

సాయంత్రం అయిదు గంటలకు ఆయన రానే వచ్చారు. రాగానే కాఫీ, టిఫిన్ అందించి అది పూర్తి కాగానే 'ఏమండీ మా అన్నయ్యపెండ్లి, రమ్మని మరీమరీ వ్రాశాడు" యిక ఉండలేక చెప్పేసి శుభలేఖ చూపాను.

ఆ శుభలేఖ చదువుతుంటే ఆయన ముఖాన్ని పరిశీలిస్తూ కూర్చున్నా! "అరే నీకు అన్నయ్య వున్నాడా?" అని ఆయన ప్రశ్నిస్తే యింతకాలం వరకు చెప్పని సంగతులన్నీ చెప్పి ఆయన్ని ఆశ్చర్యపెడదామనుకున్న నా ఆలోచనలకు విరుద్ధంగా ఆయన ముఖం తీవ్రరూపం దాల్చేటప్పటికి నా పరిస్థితి యెలా మారిందో మీకు చెప్పనక్కరలేదనుకుంటా!

ఆయన తన భావాన్ని ఎలాగో అణచిపెట్టుకొని "నీకింతవరకు అన్నలున్నట్లు నాకు తెలియదే! స్వంత అన్నలు కాకపోయినా కనీసం పెద్దమ్మ చిన్నమ్మ కొడుకులు కూడా లేరుకదా! మరి ఈ అన్న ఎక్కడ నుండి వచ్చాడు?"

ఎంతో విశాల హృదయులనుకున్న ఈయన కూడ నన్నపార్థం చేసుకొన్నారు. అబ్బ! ఆ మాటల్లో ఎంత అనుమానం!

అన్నయ్య సంగతి ఆయనతో చెప్పుదామని నోరు తెరిచానుగాని ఇంతలోకే ఆయన "నాకు క్లబ్‌కి టైమ్ అయింది. పోతున్నా" అంటూ విసురుగా బయటకు వెళ్ళిపోయారు!

ఇక నేను అలాగే కొయ్యబారిపోయి తర్వాత కొంచెం సేపటికి శరీరాన్ని ఆధీనంలోకి తెచ్చు

46 వ పేజీ చూడండి



అమ్మ నా
కల్జానా
స్వీకరిస్తోంటే
నేను
ఆశ్చర్యపడ్డాను!




కల్జానా-డి
విటమిన్‌తో ఉత్తేజకరమైన కాల్షియమ్
గర్భిణీ స్త్రీలకు, శిశువులను పెంచుతున్న తల్లులకు,
ఎదుగుచున్న బాలలకు

GRS.55 TEL

చూచుటకు అందముగను
వినుటకు రమ్యముగను నుండు

Comer కామర్
రేడియోస్



మాడల్ నం. R 44 A.
ఏ.సి. 6 వాల్వ్స్ 4 బ్యాండ్స్
వెల రూ. 250/-
ఎక్సైజ్ ఢ్యూటీ
మరియు ఇతర
పన్నులు మినహా

తయారుచేయువారు:
సింగ్ రేడియో కంపెని, ఢిల్లి-6
మద్రాసు, మైసూరు, కేరళ & ఆంధ్ర ప్రదేశములకు:
డిస్ట్రిబ్యూటర్లు:
కృష్ణ (సేల్స్) ఏజెన్సి,
48, మౌంట్ రోడ్, మద్రాసు-6 ఫోన్: 85168

KSA/2

సిటీ డీలర్లు: మెసర్సు ఎన్ జీ స్,
బ్లాకు నెం. 17 & 18, కాంగ్రెస్ బిల్డింగ్స్, 111, మౌంట్ రోడ్, మద్రాసు-6.


# జీవితం

16 వ పేజీ తరువాయి

కాని ఎలాగోపోయి మంచంమీదపడి ఏడ్చాను. ఇది జీవితంలో నా ఆఖరి ఓటమి! ఏడ్చిఏడ్చి యిక ఓపిక లేక, ఓదార్చేవాళ్ళు లేనిపరిస్థితి తలుచుకుంటూ పిచ్చిగా నవ్వుకున్నా!

అన్నయ్య విషయంలో నన్నింతవరకూ ఎవరు అర్థంచేసుకోలేదు! యిదే నా బాధ! కనీసం మా వారన్నా అర్థంచేసుకుంటారని ఆశించాను గాని ఈ సారికూడ పొరబడ్డానని అర్థమయింది!

ఆఁ.... మళ్ళా నా కథలోకి వస్తున్నా! తర్వాత నేను మంచంమీదనుంచి నెమ్మదిగా లేచి బల్లదగ్గరకు వెళ్ళి అన్నయ్య వ్రాసిన ఉత్తరం తీసికొని మళ్ళీ యింకోసారి చదవడము మొదలుపెట్టా.

"చెల్లీ! నీవు, మీఆయనా,కలసి ఎలాగయినా పెళ్ళికి నాలుగు రోజులు ముందు రావాలి" నాకు నవ్వువచ్చింది ఇప్పుడు నా పరిస్థితి అన్నయ్యకు తెలిస్తే ఎలాగుంటుంది? పిచ్చి అన్నాయ్! అందరూ తనలాగే అమాయకంగా నిష్కల్మషంగా వుంటారని అనుకుంటాడు! నేను పెళ్ళికి వెళ్ళకపోతే ఎంత బాధపడతాడు. అబ్బ! యిక ఆలోచించలేకపోయా! అసలే అన్నయ్య మనస్సు చాలా సున్నితం!

అప్పుడు నేను హైద్రాబాదులో బి. ఎస్‌సి చదువుతున్నాను. హాస్టల్లో వుండేదాన్ని! ఫైనల్ ఇయర్‌లో నేను, తార స్నేహితుల మయ్యాం!

విజిటింగ్ సమయంలో హాస్టల్ అమ్మాయిలను కలుసుకోడానికి వాళ్ళ బంధువులు వస్తూండేవారు. నా కెవ్వరూ బంధువులు అక్కడ లేకపోవడంవల్ల నా కెవ్వరూ వచ్చేవారుకాదు. అందర్నీ చూస్తూంటే నాకన్పించేది: "నాకూ ఒక అన్నవుంటే, యిక్కడే చదువుకుంటూంటే, వాడు అపుడు నన్ను చూడడానికి వచ్చేవాడ"

ఈ మాటే ఒకసారి తారతో అన్నాను. అది నవ్వి, "నీకు అన్న కావాలంటే యింతకాలం చెప్పలే దెందుకు? సరేలే! ఇపుడన్నా చెప్పావుగా నేను చూచి పెడతాలే" అంది. ఏదో తమాషాకు అంది అనుకొని ఎప్పుడోకాదు యిప్పుడే కావాలి" అని అన్నాను.

"అయితే పదు, మా అన్నయ్య వచ్చేటైమ్ అయింది" అంది.

వేరేవాళ్ళతో మాట్లడ్డానికి భయపడే నేను ఎలా వెళ్ళానో యేమో మొత్తానికి తారతో వెళ్ళాను. అపుడు చూచాను తార అన్నయ్యను. అంటే యిపుడు మాఅన్న. తార మా ఇద్దర్నీ ఒకరి నొకరికి పరిచయం చేసింది. నేను మాట్లాడడానికి ముందు కొంచెం బిడియపడ్డా. అన్నయ్య కలుపుగోలుతనంముందు నా బిడియం మాయమయింది! "ఇంత మంచి వాళ్ళుంటారా" అని నా కా రోజు చాలా ఆశ్చర్యం వేసింది! ఒక్కరోజులోనే నాకు అన్నయ్య దొరికాడు.

నా జీవితంలో అన్నయ్యను మొదటిసారిగా కలుసుకొన్న ఆరోజు ఎప్పటికి మర్చిపోలేను.

ఇక అప్పటినుండి బయటకు ఎక్కడకువెళ్ళినా తార,నేను, అన్నయ్య—ముగ్గురం కలిసే వెళ్ళేవాళ్ళం.

అన్నయ్య అనేవాడు: "నాకిప్పుడు ఒక్క చెల్లి కాదు ఇద్దరు." చెల్లిఅని పిలిపించుకోవడం నా కెంతో సంతోషంగా వుండేది.

ఈ విధంగా కొన్ని రోజులు గడిచిపోయాయ్! ఒక రోజు మా రూమ్‌మేట్ సరోజ వచ్చి "యిదిగో సుమతీ! నీవు తార—వాళ్ళ అన్నతో తిరుగుతుంటే అందరూ ఏమనుకుంటున్నారో తెలుసా? కొంచెం జాగ్రత్తగా వుంటే మంచిది" అని అంది.

నాకు భలే కోపం వచ్చింది. "అందరూ ఏమన్నా అనుకోనీ లోకం అంటే నా కేం భయంలేదు. తిరిగే వాళ్ళకు లేని భయం నా కెందుకూ? అందరూ ఏదో అనుకొంటారని మా అన్నను నేను వదులుకోలేను. దయచేసి మళ్ళా ఇటువంటి మాటలు నా దగ్గర అనకు" ఖచ్చితంగా మొఖంమీద చెప్పేశాను. అంతే! అప్పటినుండి సరోజ నాతో మాట్లాడటం మానే సింది.

ఈ సంగతి అన్నయ్యతో చెప్తే చాలా బాధ పడ్డాడు. అయ్యో! ఈ సంగతి ఎందుకు చెప్పానా అని విచారించాను. అన్నయ్య కొంచెం సేపయిన తర్వాత "అనవసరంగా లేనిపోని మాటలు అన్పించు కోడం ఎందుకు? ఇప్పటినుండి మనం ఎక్కువగా కలుసుకోవద్దు. ఏమంటావ్ చెల్లీ?" అనడంతో నిజం చెప్పొద్దూ—నాకు కోపం ఏడుపూ రెండూ వచ్చాయ్!

నేను "అదేంటన్నయ్యా! అలాఅంటావ్. వాళ్లేదో అన్నారని మనం కలుసుకోవడం మానేయాలా? నీది మరీ యింత సుతి మెత్తని హృదయంఅని తెలిస్తే అసలు నీతో ఈ సంగతి చెప్పకేపోదునే" అన్నాను.

ఆ రోజు సినిమా ప్రోగ్రాము ఉండడంతో తక్కిన గొడవలన్నీ మర్చిపోయి బయలుదేరదామను కొనేటప్పటికి "అన్నట్లు చెప్పడం మర్చిపోయా. రేపునాకు కెమిస్ట్రీ పరీక్షవుంది. మీరిద్దరూ వెళ్ళండి" అంది తార.

అలాగయితే ఈ రోజుకి సినిమా మానేస్తామని అన్నాము మేమిద్దరం. 'నేను రాలేక పోయినందుకు మీరిద్దరూ మానేయడం యేం బాగోలేదు. మీరు వెళ్ళి తీరవలసిందే' అని పట్టుబట్టింది తార.

సరేనని అన్నయ్య, నేను బయలుదేరాం. ఇంతకాలం ముగ్గురం కలిసి పోయేవాళ్ళంగాని ఈసారి అన్నయ్య, నేను—యిద్దరమే వెళ్తున్నాం! నాకు అది తప్పుగా కాని, భయంగాకాని తోచలేదు. లోకం గ్రుడ్డిది. మమ్మల్ని చూచి పెడర్థాలు తీస్తుంది! కాని దేవుడికి తెలుసు మా హృదయ నైర్మల్యం! అదేచాలు!

టిక్కట్లు తీసుకొని లోపలికి వెళ్లేటప్పటికి సరోజ, ఆమె స్నేహితురాళ్ళు కన్పించారు. మమ్మల్ని చూడగానే ఏదో చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు.

సినిమానుంచి వచ్చిన తర్వాత 'మంచి సినిమా పోగొట్టుకున్నావ్ పాపం!' అని తారను ఉడికించా! ఆ మరుసటిరోజున డైనింగ్ రూమ్‌లో సరోజ ప్రక్కనవున్న అమ్మాయిలతో ఏదో రహస్యంగా చెప్తుంటే వాళ్ళు మధ్యమధ్య నావైపు చూస్తూన్నారు! నేను గమనించకుండ నావైపు చూడాలనే వాళ్ళ తాపత్రయం చూస్తుంటే నాకు నవ్వు వచ్చింది. వాళ్ళ మూర్ఖత్వానికి ఏమనాలో నాకర్థం కాలేదు.

మనుష్యులు మంచిని ఎప్పటికీ ముందుగా గ్రహించ లేరనుకుంటా!

ఒకరోజు అన్నయ్య తాను వచ్చినట్లు తెలుపుతూ ఫ్యూన్‌కి కాగితంయిచ్చి పంపాడు. తార వస్తుందేమో, యిద్దరం కలిసి పోదామనుకున్నాను. ఇంకా ఏం చేస్తున్నదా అని కాలేజికి వెళ్ళి (హాస్టలు, కాలేజి ఒక దగ్గరే వున్నాయి) చూస్తే ఇంకా కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ చేస్తుంది. నన్ను చూచి బయటకు వచ్చింది. అన్నయ్య వచ్చాడు అని చెప్పాను. తనకు రావడానికి వీలులేదనీ, నన్ను వెళ్ళి మాట్లాడమనీ, వీలుఅయితే తర్వాత వచ్చి కలుసుకుంటానని చెప్పింది.

సరేనని చెప్పి వెళ్ళాను. అన్నయ్య యేదో జోక్ చెప్తుంటే ఒకటే నవ్వుతున్నాను. ఇంతలో ఎవరో తెలిసినవాళ్ళు వస్తున్నట్లు దూరంనుంచి కన్పించింది. ఎవరై వుంటారా? అని ఆలోచిస్తుండగానే ఆ వ్యక్తి దగ్గరకు వచ్చేటప్పటికి గుర్తుపట్టాను. అంతే. ఆశ్చర్యంతో అలాగే గుడ్లప్పగించి చూడటం మొదలుపెట్టాను.

---

"నీకు కఠినాతి కఠిన శిక్ష విధిస్తున్నాను." అన్నాడు న్యాయమూర్తి అతి గంభీరంగా.

న్యాయస్థానంలో జనం చెవులు నిక్కించి కఠినాతి కఠిన శిక్ష ఏమిటా? అని ఆలోచిస్తున్నారు.

గట్టిగా ఊపిరి పీల్చుకొని న్యాయాధికారి ఇలా అన్నాడు. "నిన్ను జైలుకి పంపి హాయిగా బ్రతికే నివ్వను. ఈ క్షణాన విడుదల చేస్తున్నాను. పన్నుల భారం, నిరుద్యోగం, రాజకీయ కక్షలు, అణ్వాస్త్రాల వల్ల వాటిల్లే ముప్పులతో సతమతమవుతూ ఉండు"

"సింహం" (విజయవాడ)

---

రెండుని మిషాలు అలాగే గడిచిపోయిం తర్వాత "అన్నయ్యా! బావ వచ్చాడు" అని చెప్పి లేవబోతూండగా బావ మావైపు తీక్షణంగా ఓసారి చూచేటప్పటికి గుండె బేజారయింది. అలాగే తడబడుతూ వెళ్ళి, బావను విజిటర్స్ పుస్తకంలో పేరు వ్రాయమని చెప్పాను. తర్వాత అన్నయ్యదగ్గరకు తీసుకొని వచ్చాను.

"ఈయన ప్రభాకరన్నయ్య! ఇక్కడ కెమిస్ట్రీలో రిసెర్చి చేస్తున్నాడు." ఇక "ఈయన మా బావ — రాజా. వైజాగ్‌లో ఇంజనీరింగ్ చదువుతున్నాడు" ఇలా యిద్దర్నీ పరిచయం చేశాను.

అన్నయ్య ఎంతో సరదాగా చనువుగా బావతో మాట్లాడుతున్నాడు గాని బావమటుకు ఏదో ముళ్ళ మీద కూర్చున్నట్లు కన్పించాడు. మధ్యమధ్య నేను కూడ మాట్లాడుతున్నాను. ఇంతలోకి తార కూడ వచ్చింది. మాబావను ఆమెకుకూడ పరిచయంచేశాను. కొంత సేపయినతరువాత తార తానేదో అర్జెంట్‌గా కొనాలని, అందుకు తోడుగా అన్నయ్యను తీసికొని వెళ్తున్నానని లేచింది.

"పాపం చాల కాలానికి—అదీ అకస్మాత్‌గా కలుసుకున్నారు గాబోలు బాగా మాట్లాడుకోండి. బెస్ట్ ఆఫ్ లక్" అని నవ్వుతూ తార అన్నయ్యతో వెళ్ళి పోయింది. దాని కొంటె మాటలకు నాకు నవ్వు వచ్చింది గాని బావముఖం చూచేటప్పటికి నవ్వు మాయమయింది. ఇంతవరకూ అడుగుదామను కొన్న విషయాలు యిక అడగకుండ వుండలేక పోయాను.

'ఏం బావా! యింత అకస్మాత్తుగా వచ్చావు. ఒక్క ఉత్తరమన్నా వ్రాయకపోయావా?' నే నను కోని విధంగా మొఖం యింకా తీవ్రంగా మారింది. నే నాశించని జవాబు కాదు — ప్రశ్న — "ఏం నే నకస్మాత్తుగా వచ్చినందుకు పట్టుబడ్డావని బాధగా వుందా?"

ఛీ! బావ ఎంత నీచంగా ఆలోచిస్తున్నాడు? ఇపుడర్థమయ్యింది. ఏదో అనుమానముండే అంత దూరంనుంచి వచ్చాడన్నమాట!

నేను ఇంక ఏమీచెప్పలేకపోయాను! అవును చెప్పినా లాభంవుండదు.

ఇక నేను అడగవలసిన అవసరం లేకపోయింది. బావ చెప్పడం మొదలుపెట్టాడు. "నా స్నేహితుడు ఒకడు ఇక్కడ ఉన్నాడు. వాడు వ్రాసిన ఉత్తరం మొన్ననే అందింది. నీవు, ఆ ప్రభాకర్ కలసి తిరగడం వాడు చూచాడట! స్నేహితుణ్ణిగాబట్టి నీ మేలు కోరి చెప్తున్నా. ఆ సంగతి ఏదో తేల్చుకో! అని. నిజంగా ఈ సంగతి చదివేటప్పటికి నాకు మా ఫ్రెండ్‌మీద కోపం వచ్చింది. ఏదో పొరబడి ఉంటాడని అనుకొన్నాను. అయినా అనుమానమేమీ ఉండకూడదని వెంటనే బయలుదేరి వచ్చాను. కాని, ఇంక ఏమీ అడగకుండానే బుజువైపోయింది." ఇదన్నమాట సంగతి. నేను నోరెత్తకుండా అలాగే ఉన్నాను. నేను మౌనంగా ఉండడంతో ఇంకా కోపం రెచ్చిపోయి, "ఛీ! నీవు ఇలాటి దానివని నేను ఎప్పుడూ వూహించనైనా వూహించలేదు. పోనీ, ఇప్పటికన్నా నీ రూపం బయట పడింది. ఇక నీకు, నాకు ఎటువంటి సంబంధంలేదు."

ఒక్కసారి షాక్ తిన్నట్లయింది. సహృదయుడనుకున్న బావేనా ఇలా మాట్లాడుతున్నాడు. ముందు వెనుక ఆలోచించకుండా ఎలా దూషిస్తున్నాడు. ఇక భరించలేకపోయాను! ఎంత సంకుచిత భావాలు లేకపోతే అంతదూరంనుంచి పరుగెత్తుకొని వచ్చాడు. ఇటువంటి భావాలున్నవాడిని చేసుకొనేకంటే పెండ్లి మానుకొనడమే నయమనుకొన్నాను.

ఇక కోపం పట్టలేక అనేశాను 'బావా! నీకిటువంటి తలంపులుంటాయని నే నెప్పుడూ అనుకోలేదు. మన పెండ్లికాకముందే నిన్ను బాగా అర్థం చేసుకోడానికి నాకు మంచి అవకాశం ఇచ్చినందుకు నీ మేలు ఈ జన్మలో మర్చిపోలేను. ఇక వస్తా" అని హాస్టల్లోకి వెళ్ళిపోయాను.

అలాగని వచ్చేశానే గాని, నిజంగా నా హృదయం బ్రద్దలై పోతోంది.

ఇంతకాలం నేను నిర్మించుకున్న ఆశా

పాధాలన్నీ నేటితో కుప్పగా కూలిపోయాయ్! బావ యింజనీరింగ్ పూర్తిచేస్తాడు. తర్వాత... ఇలా ఆలోచిస్తూ ఇన్నిరోజులు గడిపాను. గాని ఈ రోజుతో జీవితం శూన్యంగా మారింది.

ఇలా ఆలోచిస్తూండగా తార వచ్చింది. నేను మంచంమీదనుంచి లేచి యేమీ జరగనట్లు వుండ డానికి ప్రయత్నించాను. ఎందుకంటే ఈ సంగతి ఆమెకు చెప్తితే అన్నయ్యకు తప్పక చెప్తేస్తుంది. అసలే అన్నయ్యది సున్నిత హృదయం.

"ఏమే! బావ వచ్చినందుకు మొహం అంత చక్కగా వుందేం? అపుడే వచ్చి వెళ్ళిపోయాడనా యేమిటే కొంపదీసి"అని అంది విచార రేఖలు కన్పిస్తున్న నా మొఖంచూచి

బలవంతంగా నవ్వుతెచ్చుకోడాన్కి ప్రయత్నం చేసి అప్పటికి ఎలాగో తప్పించుకొన్నాను.

కాలేజి చివర టరమ్‌లోకి వచ్చేశాము. గనుక పరీక్షలకు సన్నద్ధులమవుతున్నాం! అన్నయ్య అప్పు డప్పుడూ వచ్చేవాడు. కెమిస్ట్రీలో అర్థంకానివి చెప్పేవాడు.

ఫిబ్రవరి చివరి వారంలో హాస్టల్‌డే ఏర్పాటు చేశాము. ఆరోజు బంధువులను, మిత్రులను ఆహ్వా నించవచ్చును. నేను అన్నయ్యను ఆహ్వానించాను. ఆరోజు కష్టాలన్నీ మర్చిపోయి యెంతో సరదాగా గడిపాము. హాస్టల్‌డే ఎప్పుడూ రాత్రులే జరుపు తారు. ఆరాత్రి విందు చాలా బాగా ఏర్పాటుచేశాము.

అన్నయ్య సరదాకి "ఏం! మీ డిన్నరు ఎంత ఘోరంగా వుంది. అనవసరంగా వచ్చాను. సమయం దండుగ! మా హాస్టల్‌డే ఎంత బ్రహ్మాండంగా చేస్తామో చూడండి"అని అంటూ రెండో ఐస్ క్రీమ్ కప్ తీసుకొన్నాడు.అపుడు నేను 'ఏం అన్నయ్యా! మే మేమీ బాగా చేయలేదంటూనే రెండో ఐస్‌క్రీమ్ కొట్టేస్తున్నావ్ పాపం! మమ్మల్ని సంతోషపెట్టడాని కనుకుంటా! థాంక్స్!" అనే టప్పటికి అన్నయ్య నవ్వకుండా ఉండలేకపోయాడు.

హాస్టలు గదులన్నీ అన్నయ్యకు నేను, తార చూపించాము. మా గదిలో కాస్సేపు కూర్చున్నాడు. ఇక పదిన్నర అవడంతో వెళ్ళిపోయాడు.

పరీక్షలు మరీ దగ్గర పడటంతో అన్నయ్యను తరచుగా కలుసుకోడానికి వీలులేకపోయింది.

ఎలాగో పరీక్షలు అయ్యాయనిపించుకొన్నాం. ఇంటికి వెళ్ళేముందు అన్నయ్యనొకసారి కలుసు కొన్నాను.

'ఏం చెల్లీ! పరీక్షలు బాగా వ్రాశావా?' అడిగాడు అన్నయ్య

"ఆ .... ఏదోలే. మాబోటివాళ్ళకు వుండనే వుందిగా జనతాక్లాసు. ఫర్వాలేదు' ఇద్దరం నవ్వు కున్నాం! అంతే. అదే నేను ఆఖరిసారిగా అన్నయ్యను చూడడం! మా ఊళ్ళో నాలుగు రోజులుండి పెద్దమ్మకూతురు పెండ్లి యింకా పదిహేను రోజు లుండగానే వాళ్ళ ఊరికి రమ్మని నాకు వుత్తరం వ్రాసింది. నేను అన్నయ్యకు మా పెద్దమ్మవాళ్ళ యింటి చిరునామా వ్రాసి, అక్కడికే వుత్తరాలు వ్రాయుమని చెప్పి ప్రయాణమయ్యాను.

నెల తర్వాత యింటికి వచ్చేశాను. కొన్ని రోజులకు ఫలితాలు కూడా వచ్చేశాయి. మదిరెండు

# జీవితం

రోజులకు అన్నయ్య 'కంగ్రాచ్యులేషన్స్' అంటూ ఉత్తరం వ్రాశాడు.

"ఆ ఉత్తరం ఎక్కడనుండి వచ్చింది?" అమ్మ ప్రశ్న.

'అన్నయ్య వ్రాశాడు.' అంటూ చూపాను. ఆ అన్నయ్యగురించి అడుగుతుందనీ, అపుడు సరదాగా అంతా చెబుదామని ఆశించాను. కాని అమ్మ మాట్లాడకుండా వెళ్ళిపోయింది! నాకు చాలా బాధ అనిపించింది. కొంపదీసి అమ్మకూడ అపార్థంచేసుకో వడంలేదుకదా! ఊహించడానికే బాధనిపించింది.

నే ననుకున్నట్లే అమ్మ కొంచెం సేపయింతర్వాత వచ్చి, 'సుమతీ! ఆ ప్రభాకర్‌కి ఉత్తరం వ్రాద్దామను కుంటున్నావేమిటె? అటువంటి పిచ్చిపనులు చేయకు' అన్నది.

విమర్శకుడడిగాడు రచయితను: ఏమయ్యా, నే నింత తిడుతూ నీపుస్తకంమీద వ్యాసం వ్రాశానే! ఖాతర్ లేదా? అని.

రచయిత: "మీరు నా పుస్తకం కొని చదివారా?" "లేదు" అన్నాడు విమర్శకుడు."నా పుస్తకం కొని చదవందే నాకు ఆవ్యక్తి మీద ఖాతర్ వుండదు.

—విద్యారాణి.

ఇది నేను కొంత అనుభవంమీద ఊహించుకొన్న విషయం కాబట్టి బావ వచ్చినప్పుడు పొందినంత బాధ కలగలేదు. మన మనస్సు లెంత పవిత్రంగా వున్నా, 'మనవాళ్లే మనను నమ్మకపోతే ఎంత బాధగా వుంటుంది! ఇక వేరే మనుష్యుల సంగతి చెప్పనక్కర లేదుకదా!'

బావ ఇంజనీరింగ్ పూర్తిచేశాడని తెలిసింది. కాని యిపుడు ఆ విషయాలతో నా కే సంబంధం లేదు. అదీగాక ఒకరోజు బావదగ్గరనుండి మా నాన్నకు వుత్తరము వచ్చింది." మీ అమ్మాయికి నాకంటే ఎంతో అందగాడు, చదువుకున్నవాడు దొరుకుతాడు. నేను కోరేది కూడ అదే!" ఇదీ ఆ ఉత్తరంలోవున్న సారాంశము.

అమ్మా, నాన్నలకు నేనీ సంగతులన్నీ ముందు ముందు చెప్పకుండడమే మేలనుకొని యేమీ చెప్ప లేదు. ఇప్పుడు వాళ్ళకు ఆ ఉత్తరంలో వున్న సంగ తులు అర్థంకాక తెల్లబోయారు. నేను ఏడ్పు మొదలుపెడ్తా ననుకొని నన్ను అనునయించ బోయారు గాని, నేను విరాగినిలా అలాగే శూన్యంగా చూస్తూండటంతో మరీ తెల్లబోయారు.

నాన్న సంబంధాలు వెదకటం మొదలుబెట్టారు. నా నిర్దోషిత్వాన్ని తెలియబరుస్తూ బావకు వుత్తరం వ్రాద్దామని ఎన్నోసార్లు అనుకొని అభిమానం అడ్డు రావడంతో మానేశాను.

"వాడు చెప్పాలి కాబోలు, తనకంటె మంచివాడు దొరుకుతాడని. వాడికంటే పదిరెట్లు ఎక్కు వయిన వాడిని తెస్తాను. ఏమనుకున్నాడో దొర్భాగ్యుడు!" ఇవి రోజూ నాన్న అనే మాటలు. యింకా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

నాకుమాత్రం పెళ్ళిచేసుకోవాలని అసలులేదు. జీవితంలో ఒకసారి ప్రేమించాను! పెద్ద దెబ్బ తిన్నాను! ఇక చాలు. అనుభవం సంపాదించా. మళ్ళీ యింకొకర్ని నమ్మలేను! ఎలాగో ధైర్యం పుంజుకొని అమ్మకు చెప్పాను "నన్ను ఇలా వదిలేయండి, నేనే దన్నా వుద్యోగం చేసుకొని బ్రతుకుతాను గాని పెళ్ళి చేసుకోను." అమ్మ నా మొండితనం చూచి బెదరించు కొంది.

నాన్న ఈ సంగతి విని "సుమతీ! మన ఇంటి మర్యాద నిలబెట్టడానికన్నా నీవు పెళ్ళిచేసుకొని తీరవలసిందే! ఒకప్రక్కన అంతా సిద్ధమవుతుంటే నీ విటువంటి పిచ్చివేషాలు వెయ్యకు" కసిరారు నాన్న!

నేను మౌనంగా విన్నాను. ఆ రాత్రి నేను యేడ్చినంత ఎప్పుడూ ఏడ్వలేదనుకుంటా! ఇక పెళ్ళి పదిరోజులుంది! బావను పెళ్ళికొడుకుగా ఊహించుకొన్నాను. నా పిచ్చి ఊహలకు అంత బాధలోనూ నవ్వుకున్నాను. చచ్చిపోతే? అను కున్నాను. బ్రతికి సాధించలేనిది చచ్చి సాధిస్తానా? బ్రతకడానికి భయం, గాని చావడానికి ధైర్యంలేదు.

ఈ వార్త తెలియగానే చుట్టుప్రక్కల అమ్మ లక్కలందరూ మా యింటికి వచ్చి భోగట్టా సేక రించడం మొదలుబెట్టారు.

ఈప్రపంచంనుంచి దూరంగా పారిపోయి ఏ కొండ ల్లోనో తలదాచుకుంటే బాగుంటుందనిపిస్తుంది! కాని యిదిమటుకు సాధ్యమవుతుందా!

నేను అన్నయ్య పెళ్ళికి వెళ్ళలేకపోయాను! మీరు ఆశ్చర్యపోరనుకుంటా!

మరుసటిరోజు అన్నయ్యకు ఉత్తరం వ్రాశాను. నా బాధంతా వ్రాసేద్దామనుకొన్నాను గాని అన్నయ్య బాధపడతాడని యింతకాలం దాచిన విషయాలు ఇప్పుడు చెప్పటంలో అర్థంలేదు! "ఆయన అర్జెంటుగా ఏదో ఊరికి వెళ్ళవలసివచ్చింది! అందు కని రాలేక పోతున్నాం! క్షమించన్నయ్యా!" యిలా క్లుప్తంగా వ్రాశాను. అన్నయ్యకు అబద్ధం వ్రాస్తు న్నందుకు బాధగా ఉన్నా గత్యంతరంలేక ఉత్తరం పోస్టు చేశాను.

ఇదంతా జరిగి యిప్పటికి అయిదు సంవత్సరా లయింది. ఇంతవరకూ అన్నయ్యను చూచే అదృ ష్టము కలుగలేదు. ఎప్పుడన్నా ఆ భాగ్యం కలుగు తుందనే ఆశతో కనిపెట్టుకున్నాను. ఎందుకంటే పెళ్ళికాగానే అన్నయ్య, వదిన విదేశాలకు వెళ్ళారు. ★